RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం AKSHARA VEDAM TELUGU DAILY

Published at Karimnagar circulated in : Telangana

సంచిక : 357 సంపుటి : 02 సోమవారం 17-11-2025 పేజీలు -8 వెల: రూ. 05.00

## విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

తెలంగాణ స్టేట్ బ్యూరో పొన్నం ప్రసాద్ గౌడ్

9666992524

# కసరత్తు షురూ

## నేటి నుంచి తెలంగాణ రైజింగ్ -2047

- విజన్ డాక్యుమెంట్‌పై మేధోమదనం
- బేగంపేటలోని ప్రజా భవన్ వేదికగా రూపకల్పన
- అన్ని శాఖల అధిపతులకు ఆదేశాలు



**హైదరాబాద్ నవంబర్ -16 అక్షరవేదం**

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ సర్కారు కొలువుదీరి డిసెంబరు ఏడు నాటికి రెండేండ్లు పూర్తి కావస్తోన్న నేపథ్యంలో ద్వితీయ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తమైంది. ఇందులో భాగంగా వచ్చే నెల 8,9 తేదీల్లో చర్చించబోయే 'తెలంగాణ రైజింగ్, విజన్ డాక్యుమెంట్ - 2047' రూపకల్పనకు సోమవారం నుంచి కసరత్తులు షురూ కానున్నాయి. హైదరాబాద్ బేగంపేటలోని ప్రజా భవన్ ఇందుకు వేదిక కానుంది. ఈ ప్రక్రియలో భాగస్వాములయ్యేందుకు అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, ఉన్నతాధికారులు, విభాగాధిపతులు విధిగా హాజరు కావాలంటూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు. డాక్యుమెంట్ రూపకల్పన ప్రక్రియ ఈనెలాఖరు వరకు కొనసాగనుంది. ఆ తర్వాత దానిపై ఒక నివేదికను రూపొందించి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేయనున్నారు. ఆయన డిసెంబరు 7న ప్రజల ముందు ఉంచుతారు. దానిపై అదే నెల 8,9

-మిగతా 2 లో



## రెండు రాష్ట్రాలు కలిసి నడవాలి

- చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం
- తెలంగాణ, ఏపీ అభివృద్ధికి సహకరిస్తా
- రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో ఉప రాష్ట్రపతి సీపీఆర్
- తెలుగు భాష సంరక్షణకు కృషి: చంద్రబాబు

**హైదరాబాద్, నవంబర్ -16 అక్షరవేదం**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నెలకొన్న చిన్న చిన్న సమస్యలను ఇద్దరు ముఖ్యమంత్రులు చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చునని భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. కలిసి అడుగులు వేస్తే రెండు రాష్ట్రాలూ అభివృద్ధి పథంలో పయనిస్తాయన్నారు. ఇరు రాష్ట్రాల అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు. ఆదివారం రామోజీ ఫిలింసిటీలో నిర్వహించిన రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవానికి ఉప రాష్ట్రపతి హాజరయ్యారు.

-మిగతా 2 లో



## ఉపాధికి షాక్

- భారీ సంఖ్యలో కార్మికుల తొలగింపు
- అక్టోబర్ 10-నవంబర్ 14 మధ్య 27లక్షల మంది ఔట్
- ఏపీ నుంచి అత్యధికంగా 15.2 లక్షల మంది

**న్యూఢిల్లీ**

గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఎంతోగానో ఉపయోగపడే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ)పై మోడీ సర్కారు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నది. గత కొన్నేండ్లుగా ఈ పథకాన్ని నీర్చు గార్చే విధంగా కొత్త కొత్త నిబంధనలను తీసుకొస్తూ లబ్దిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నది. కేంద్రం చర్యలతో లక్షలాది మంది లబ్దిదారులు ఈ పథకానికి దూరమవుతున్నారు. గతనెల 10 నుంచి ఈనెల 14 మధ్య దేశ్యాప్తంగా 27 లక్షల మంది ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ కార్మికుల పేర్లను డేటా బేస్ నుంచి తొలగించినట్టు తెలుస్తున్నది. ఇందులో ఆంధ్రప్రదేశ్ నుంచే అత్యధికంగా 15 లక్షల తొలగింపులు జరగటం గమనార్హం. దీంతో కేంద్రం చేపట్టిన ఈ-కేవైసీ, కొత్త డిజిటల్ విధానాలే లబ్దిదారులను ఈ పథకం నుంచి దూరం

-మిగతా 2 లో



## ఢిల్లీ పేలుడు.. కారు యజమాని అరెస్ట్

- ఆత్మాహుతి దాడి కోసం ఉమర్‌కి సాయం

**న్యూఢిల్లీ**

ఎర్ర కోట వద్ద ఈ నెల 10న జరిగిన ఆత్మాహుతి దాడి కేసు దర్యాప్తులో గొప్ప ముందడుగు పడింది. సూసైడ్ బాంబర్ టెర్రర్ డాక్టర్ ఉమర్ ఉన్ నబీకి సహకరించిన కశ్మీరీ వ్యక్తి అమీర్ రషీద్ అలీని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఢిల్లీలో అరెస్ట్ చేసింది. ఈ ఉగ్రదాడికి ఉపయోగించిన హ్యుండయ్ ఐ20 కారు అమీర్ పేరు మీద రిజిస్టర్ అయినట్లు గుర్తించిన తర్వాత అతనిని అరెస్ట్ చేశారు. ఉమర్ వద్దకు ఈ కారు చేరడంలో సహాయపడటం కోసం అమీర్ కశ్మీరు నుంచి ఢిల్లీకి వచ్చాడు. ఈ కారులోనే ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోసివ్ డివైస్ (ఐఈడీ)ని అమర్చి, ఉమర్ ఎర్ర కోట వద్ద ఆత్మాహుతి దాడి చేశాడు. ఈ కారులో కాలిపోయిన మృతదేహం ఉమర్‌దేనని ఫోరెన్సిక్ విశ్లేషణలో తేలింది. ఈ దాడి కోసం ఉమర్‌తో కలిసి అమీర్ కుట్ర పన్నినట్లు ఎన్ఐఏ గుర్తించింది. టెర్రర్ డాక్టర్ ఉమర్ ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న సంగతి తెలిసిందే.

-మిగతా 2 లో

## 100 సైట్లు.. వెయ్యిమంది హ్యాకర్లు

### ఐ బొమ్మ రవి అరెస్ట్‌తో కీలకవిషయాలు వెలుగులోకి..




- హార్డ్ డిస్కులు స్వాధీనం..ఏడు కేసులు నమోదు
- వెబ్‌సైట్లను క్లోజ్ చేయించిన పోలీసులు
- ఏడు రోజుల కస్టడీ కోరుతూ నేడు పిటిషన్ దాఖలు

**హైదరాబాద్ నవంబర్ -16 అక్షరవేదం**

సినిమాల పైరసీతో నిర్మాతలకు కోట్ల రూపాయల్లో నష్టం చేస్తున్న ఐబొమ్మ, బప్పం టీవీ వెబ్‌సైట్లను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు క్లోజ్ చేయించారు. వెబ్ లాగిన్లను, సర్వర్ వివరాలతో మూసివేశారు. నిందితుడు ఇమ్మడి రవితోనే ఆ వెబ్‌సైట్లను క్లోజ్ చేయించి దమ్ముంటే నన్ను ప ట్టుకోండంటూ సవాల్ విసిరిన వ్యక్తితోనే ఆ సవాల్‌ను ఎదు ర్కొన్నారని పోలీసుల్లో చర్చ జరుగుతుంది. ఐబొమ్మ

-మిగతా 2 లో



## స్థానికమే కీలకం

- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన నేడు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- విజన్ డాక్యుమెంట్, ప్రజా ప్రభుత్వ ద్వితీయ వార్షికోత్సవాలపై ప్రధాన చర్చ
- పథకాలపై సమీక్ష


**హైదరాబాద్ నవంబర్ -16 అక్షరవేదం**

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్‌లోని సచివాలయంలో సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు రాష్ట్ర మంత్రివర్గం భేటీ కానుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అధికార పార్టీ విజయం సాధించిన నేపథ్యంలో ఇదే ఊపులో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని సీఎం నిర్ణయించారు. అందువల్ల క్యాబినెట్‌లో ఈ అంశం కీలకం కానుంది. లోకల్ ఫైట్‌కు సంబంధించి ఏయే జిల్లాల్లో పరిస్థితి ఎలా ఉంది? ఎక్కడెక్కడ గెలుపు అవకాశాలు ఎలా ఉన్నాయి? బీసీ రిజర్వేషన్లు, దానిపై హైకోర్టులో కేసు, న్యాయస్థానం వెలువరించే తీర్పునుబట్టి ఎలాంటి వైఖరి తీసుకోవాలి? అనే అంశాలపై సీఎం, మంత్రులు ప్రధానంగా

-మిగతా 2 లో

## అమెరికాలో బర్డ్‌ఫ్లూ కలకలం

వాషింగ్టన్‌లో కేసు నమోదు



2 లో

## పత్తి రైతుల కష్టాలు పట్టించుకోండి

- మొద్దు నిద్రలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్ నవంబర్ -16 అక్షరవేదం**

రాష్ట్రంలో పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పట్టించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆరు గాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీ పార్టీల ప్రభుత్వాలు మొద్దు నిద్రలో ఉన్నాయని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్రానికి

-మిగతా 2 లో



## 19, 20 తేదీల్లో నితీశ్ ప్రమాణం!

- బీహార్ ముఖ్యమంత్రిగా పదోసారి..
- మంత్రివర్గంలో బీజేపీకి సింహభాగం

**పాట్నా**

ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే విజయం సాధించడంతో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు కూటమి నేతలు చర్యలు చేపట్టారు. మరోసారి బీహార్ ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ కొనసాగుతారని కూటమి వర్గాలు పేర్కొన్నాయి. నవంబర్ 19 లేదా 20 తేదీలలో కొత్త ప్రభుత్వం కొలువు తీరే అవకాశం ఉన్నట్టు తెలిపాయి. ప్రమాణస్వీకారానికి 19 లేదా 20లలో ఏ తేదీని నిర్ణయిస్తారనే విషయం ప్రధాని మోడీ షెడ్యూల్‌పై ఆధారపడి ఉంటుందని తెలిపాయి. ఇందుకు పాట్నాలోని గాంధీ మైదానం వేదిక కానున్నట్టు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు హాజరయ్యే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం కోసం గాంధీ మైదానంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఎన్నికల సంఘం ఆదివారం గవర్నర్ రాజేంద్ర అర్లేకర్‌కు సమర్పించింది. సోమవారం జరగనున్న మంత్రివర్గ సమావేశంలో అసెంబ్లీ రద్దుకు ఆమోదం తెలిపే అవకాశమున్నట్టు తెలుస్తోంది. ఈ తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత నీతీశ్ తన రాజీనామాను గవర్నర్‌కు సమర్పిస్తారు. తద్వారా కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు చర్యలు ప్రారంభమవుతాయి.

-మిగతా 2 లో

## సామాజిక రుగ్మతలపై చైతన్యం

- రచనలకు అద్భుత స్పందన
- తదుపరి కార్యచరణపై మంత్రి జూపల్లి సమీక్ష
- ఎంపిక ప్రక్రియ వేగవంతం
- పారదర్శకంగా చేయాలని ఆదేశాలు



**హైదరాబాద్ నవంబర్ -16 అక్షరవేదం**

సామాజిక రుగ్మతలను రూపుమాపి, ప్రజల్లో పరివర్తన తీసుకొచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం 'ప్రభాత భేరి' పేరిట చేపట్టిన వినూత్న ప్రయత్నానికి అపూర్వ స్పందన లభించింది. సామాజిక రుగ్మతలపై ప్రజల్లో చైతన్యం, అవగాహన పెంపు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కవులు, రచయితలు, కళాకారుల నుంచి కోరిన కథలు, కవిత్వం, పాటలు, సృజనాత్మక రచనలకు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమం పురోగతి, అందిన ఎంట్రీల స్థాయి, తదుపరి చర్యలపై పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం

-మిగతా 2 లో

## 21న హైదరాబాద్‌లో పర్యటించనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**న్యూఢిల్లీ నవంబర్ -16 అక్షరవేదం**

: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 21న హైదరాబాద్ నగరంలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో పోలీసులు భద్రతా చర్యలపై నిమగ్నమయ్యారు. ఇక 21న మధ్యాహ్నం 1.10 గంటలకు బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు ద్రౌపది ముర్ము చేరుకుంటారు. మ. 1.30 గంటలకు రాజ్‌భవన్‌కు చేరుకుని, అక్కడే లంచ్ చేయనున్నారు. మధ్యాహ్నం 3.25 గంటల వరకు రాజ్‌భవన్‌లోనే రాష్ట్రపతి



-మిగతా 2 లో

# రెండు రాష్ట్రాలు కలిసి నడవాలి

(మొదటి తరువాయి)

దేశంలో వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచి, సమాజ హితమే లక్ష్యంగా పనిచేస్తున్న వారికి ఈ అవార్డులను రాధాకృష్ణన్ చేతులమీదుగా అందజేశారు. అవార్డు గ్రహీతలకు మొమెంటో, ప్రశంసా పత్రంతోపాటు ఒక్కొక్కరికి రూ.10 లక్షల నగదును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. తెలుగు భాషను కాపాడుకోవడానికి రామోజీరావు స్ఫూర్తితో పనిచేస్తామని అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ జీవోలు, ఇతర ఉత్తర్వులను ఇకపై తెలుగులోనే ఇస్తామని ప్రకటించారు.

**విశేష కృషికి పురస్కారాలు..**

ఎక్సలెన్స్ అవార్డు గ్రహీతల్లో.. చెరువులు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టి జలసంరక్షణతో 18 లక్షల మంది గ్రామీణ ప్రజల జీవితాలను మార్చిన అమ్లా అశోక్ రుయాకు గ్రామీణాభివృద్ధి విభాగంలో అవార్డు దక్కింది. వైకల్యాన్ని అధిగమించి పారిశ్రామికవేత్తగా రాణిస్తున్న శ్రీకాంత్ బొల్లాకు యూత్ ఐకాన్‌గా, ప్రపంచంలోనే ఎత్తైన కశ్మీర్‌లోని చినాబ్ వంతెనను డిజైన్ చేసిన బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ ప్రొఫెసర్ మాధవీలతకు సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో పురస్కారాలు అందజేశారు. కాగా, మురికివాడల్లో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి.. వారి జీవితాల్లో మార్పు తెచ్చిన ఆకాశ్ టాండన్‌కు మానవతా సేవల విభాగంలో, కళలు-సంస్కృతి విభాగంలో సత్తుపతి ప్రసన్నకు, జర్నలిజంలో కృషికిగాను జైదీప్ హర్డేకర్‌కు, మహిళా సాధికారత కోసం పాటుపడిన పల్లబీ ఘోష్‌కు అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, బండి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# 100 సైట్లు.. వెయ్యిమంది హ్యాకర్లు

(మొదటి తరువాయి)

పరిశీలిస్తున్నారు. రవిని కస్టడీకి తీసుకుని మరిన్ని వివరాలు సేకరించాలని కోర్టులో ఏడురోజుల కస్టడీ కోరుతూ పిటిషన్ దాఖలు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ఏడు కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఫిలిం చాంబర్ పైరసీ సెల్ విభాగంతో పాటు సినీ నిర్మాతల ఫిర్యాదులతో ఈ కేసులు నమోదయ్యాయి. సినీ ఇండస్ట్రీని టార్గెట్ చేసుకుని రవి బెదిరింపులకు పాల్పడినట్లు చెప్పారు.

**సాఫ్ట్‌వేర్ ఉద్యోగం మానేసి.. పైరసీ రంగంలోకి..**

ఐబొమ్మ రవి అరెస్ట్‌తో కీలకవిషయాలు వెలుగు చూస్తున్నాయి. ఒకప్పుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసిన ఇమ్మడి రవి తక్కువ సమయంలో డబ్బులు సంపాదించడమే లక్ష్యంగా పైరసీ రంగంలోకి దిగినట్లు తెలిపారు. ముంబై యూనివర్సిటీలో ఎంబీఏ చదివిన రవి పైరసీ రంగంలో కింగ్‌పిన్‌గా మారారన్నారు. సినిమా పైరసీకి సంబంధించి సుమారుగా వెయ్యి మంది హ్యాకర్లతో పెద్ద ఎత్తున పైరసీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. వీరంతా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కొత్త సినిమాలు పైరసీ చేశారు. అయితే వీరంతా హై సెక్యూరిటీ ఉన్న సర్వర్లను సైతం హ్యాక్ చేస్తున్నారని, సినిమా నాణ్యతను బట్టి వంద నుంచి ఐదువందల డాలర్ల వరకు కమీషన్ సంపాదిస్తున్నారని పోలీసులు తెలిపారు. ఐబొమ్మ మూసివేసినా మరో 65 ప్రాక్సీ సైట్లను ముందస్తు జాగ్రత్తగా రెడీ చేసిన రవి మరో వంద సైట్లను తన సన్నిహితుల ద్వారా మేనేజ్ చేస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది.

పైరసీ సినిమాలను అప్‌లోడ్ చేసే నిర్వాహకులు వాటి ఐపీ అడ్రస్‌లను ఎప్పటికప్పుడు మార్చుతూ ఒకరోజు ఢిల్లీ, మరోరోజు నెదర్లాండ్స్.. ఇలా నెలకు ఐపీ అడ్రస్‌లను మార్చిన సందర్భాలున్నాయని పోలీసు అధికారి ఒకరు చెప్పారు.

# పత్తి రైతుల కష్టాలు పట్టించుకోండి

(మొదటి తరువాయి)

ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, ఎంపీలు ఈ అంశంలో మోదీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. తేమశాతం, కపాస్ మొబైల్ యాప్ రిజిస్ట్రేషన్, జిన్నింగ్ మిల్లుల అవినీతి, మిల్లుల గ్రేడింగ్ అంటూ కుంటి సాకులతో సీసీఐ కొనుగోళ్లను నిరాకరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల రోజుల్లో సీసీఐ కేవలం 1.12 లక్షల టన్నుల పత్తిని మాత్రమే కొనుగోలు చేసిందనీ, ఈ సీజన్‌లో అంచనా వేసిన 28.29 లక్షల టన్నుల ఉత్పత్తితో పోలిస్తే ఇది అత్యంత తక్కువని పేర్కొన్నారు.రాజకీయాలపైనే దృష్టి సారించకుండా, రాష్ట్రంలో నెలకొన్న పత్తి కొనుగోళ్ల సంక్షోభంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పత్తికి క్వింటాల్‌కు రూ. 8,110 కనీస మద్దతు ధర ఉండగా, సీసీఐ కొనుగోళ్ల లేక రైతులు అడ్డగోలు ధరకు ప్రయివేటు వ్యాపారులకు అమ్ముకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# 19, 20 తేదీల్లో నితీశ్ ప్రమాణం!

(మొదటి తరువాయి)

**మంత్రివర్గంలో బీజేపీకి సింహభాగం**

కొత్త ప్రభుత్వంలో మంత్రివర్గ కూర్పునకు కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే గత శనివారం కేంద్రమంత్రి అమిత్‌షాతో కూటమి నేతలు భేటీ అయ్యారు. ఈ దఫా క్యాబినెట్‌లో బీజేపీకి ఎక్కువ బెర్తులు దక్కే వీలుంది. తర్వాతి స్థానంలో జేడీయూ ఇతర పార్టీలు ఉన్నాయి. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రాం విలాస్)కి 3 మంత్రి పదవులు ఇవ్వనున్నట్టు సమాచారం.

### 21న హైదరాబాద్‌లో పర్యటించనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

(మొదటి తరువాయి)

విశ్రాంతి తీసుకోనున్నారు.మ. 3.50 గంటలకు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం చేరుకుంటారు. సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు భారతీయ కళా మహోత్సవంలో పాల్గొంటారు. సాయంత్రం 6:15 గంటలకు తిరిగి రాజ్‌భవన్‌కు చేరుకుంటారు. ఆ రోజు రాత్రికి రాజ్‌భవన్‌లోనే ద్రౌపది ముర్ము బస చేయనున్నారు. 22వ తేదీ ఉదయం 9:30 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి పుట్టపర్తికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బయలుదేరనున్నారు.

# అమెరికాలో బర్డ్‌ఫ్లూ కలకలం

## వాషింగ్టన్‌లో కేసు నమోదు

**వాషింగ్టన్ :** అమెరికాలో బర్డ్‌ఫ్లూ కలకలం సృష్టిస్తోంది. వాషింగ్టన్ రాష్ట్రంలో ఒక వ్యక్తికి బర్ట్‌ఫ్లూ వైరస్‌లో నూతన వేరియంట్ హెచ్5ఎన్5 సోకినట్లు గా గుర్తించారు. గురువారం ప్రాథమిక పరీక్షల్లో హెచ్5ఎన్5ను గుర్తించగా, శు క్రవారం ధ్రువీకరికం చారు. ఫిబ్రవరి తరువాత అమెరికాలో ఇది తొలి బర్డ్‌ఫ్లూ కేసు. తాజాగా గుర్తించిన ఇన్ఫెక్షన్ మునుపటి ఇన్ఫెక్షన్ల కన్నా భిన్నంగా ఉందని వైద్య అధికారులు తెలిపారు. బర్డ్‌ఫ్లూ సోకిన వ్యక్తి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ బర్డ్‌ఫ్లూ కేసుతో అమెరికా లో ప్రజారోగ్యానికి ప్రమాదం పెరిగిందని ఆ దేశ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ఒక ప్రకటనలో తెలిపింది

# కసరత్తు షురూ

(మొదటి తరువాయి)

తేదీల్లో చర్చలు, సమాలోచలను ప్రభుత్వం నిర్వహించనుంది. విజన్ డాక్యుమెంట్‌లో వ్యవసాయ రంగపైన్నే ప్రధానంగా ఫోకస్ ఉండబోతోంది. దాని అనుబంధరంగాలైన పశు సంవర్ధక, కోళ్ల పెంపకం, మత్స్య పరిశ్రమాభివృద్ధి, గ్రామీణ చేతి వృత్తుల బలోపేతంపై నిపుణుల సలహాలను ప్రభుత్వం స్వీకరించనుంది. భారీ వర్షాలు, తుపాన్లు, వరదల నేపథ్యంలో అతలాకుతలమవుతోన్న రైతుకు వాటిని తట్టుకునేలా భరోసా కల్పించటం, స్థిరమైన ఆదాయాన్ని అతడికి వచ్చేలా చూడటమనేది తక్షణ కర్తవ్యంగా డాక్యుమెంట్‌లో చేర్చనున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన, వ్యవసాయ కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, కుటీర పరిశ్రమల్లోని వారికి మెరుగైన వేతనాలు ఇప్పించేందుకు వీలుగా ప్రభుత్వం కొన్ని చర్యలు చేపట్టనుంది. వాటిని డాక్యుమెంట్‌లో పొందుపరచనున్నారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. డాక్యుమెంట్ రూపకల్పనలో విద్య, వైద్యం, క్రీడలు, మౌలిక వసతుల కల్పన, ఉద్యోగ,




ఉపాధి అవకాశాలు, మాతాశిశు సంరక్షణ, పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించటం తదితరాంశాలను జొప్పించనున్నామని సాధారణ పరిపాలన శాఖకు చెందిన ఓ అధికారి తెలిపారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అర్బన్ ప్లానింగ్ కూడా అందులో ప్రధానాంశాలుగా ఉండబోతున్నాయి. విజన్ - 2047ను స్వల్ప కాలిక (2025-30), మధ్యకాలిక ((2030-39), దీర్ఘకాలిక (2039-47) అనే మూడు భాగాలుగా విభజించారు.

**హై పవర్డ్ అడ్వైజరీ కౌన్సిల్ ఏర్పాటు**

ప్రస్తుత రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా, పక్కాగా, పకడ్బందీగా విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించేందుకు ప్రభుత్వం ఒక హైపవర్డ్ అడ్వైజరీ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసిన సంగతి విదితమే. ఆ కౌన్సిల్‌కు సంబంధించిన ఆర్డర్‌ను జులై 25న ఆమోదించారు. ఆర్బీఐ మాజీ గవర్నర్లు, ప్రముఖ ఆర్థిక వేత్తలు డాక్టర్ దువ్వూరి సుబ్బారావు, డాక్టర్ రఘురామ్ రాజన్, సామాజిక కార్యకర్త, ఆర్టీఐ యాక్టివిస్ట్ అరుణా రారు, సమ్మిళిత వృద్ధి, ఆహార భద్రత నిపుణురాలు ప్రొఫెసర్ జయతీ ఘోష్, హక్కుల కార్యకర్త, ప్రముఖ న్యాయవాది హర్ష మందిర్‌తోపాటు మొత్తం 16 మంది ఈ కౌన్సిల్‌లో సభ్యులుగా ఉంటారు. ఈ కౌన్సిల్‌కు, ప్రభుత్వానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని హైదరాబాద్ లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) అందించనుంది.

# ఉపాధికి షాక్

(మొదటి తరువాయి)

చేస్తున్నాయని సామాజిక కార్యకర్తలు, మేధావులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో 10.5 లక్షల మంది కార్మికులు మాత్రమే కొత్తగా పథకంలోకి చేరారు. కాగా కార్మికుల తొలగింపు అసాధారణంగా ఉన్నదని సామాజిక కార్యకర్తలు, మేధావులతో కూడిన లిబ్ టెక్ అనేపరిశోధనా సంస్థ వెల్లడించింది. గత ఆరు నెలల్లో 15 లక్షల తొలగింపులు జరగగా.. ఒక్క నెలలోనే 27 లక్షల మంది కార్మికులు తొలగింపునకు గురయ్యారని సమాచారం. అంటే దాదాపు రెండు రెట్ల తొలగింపులు జరిగాయి. ఇది పలు అనుమానాలను రేకెత్తిస్తున్నదని సామాజిక కార్యర్తలు అంటున్నారు. లిబ్‌టెక్ విశ్లేషణ ప్రకారం.. 2025-26 ఆర్థిక సంవత్సరంలోని తొలి ఆరు మాసాల్లో మొత్తంగా 83.6 లక్షల మంది కార్మికులు (నెట్ ఆడిషన్) చేరారు. తొలగింపులు 15.2 లక్షలుగా ఉన్నది. నవంబర్ నెల మధ్య వరకు చూస్తే కార్మికుల చేరికలు 66.5 లక్షలకు పడిపోయాయి. దీంతో ఒక్క నెలలోనే 17 లక్షల మంది కార్మికులు పథకానికి దూరమయ్యారు.

**ఈ-కేవైసీ పూర్తయిన రాష్ట్రాల నుంచి తొలగింపులు అధికం**

కాగా ఈ-కేవైసీ పూర్తి చేసిన రాష్ట్రాల్లో ఈ తొలగింపులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్ నుంచి 78.4 శాతం మంది ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోగా.. అత్యధికంగా 15.92 లక్షల మంది కార్మికులు తొలగింపునకు గురయ్యారు. ఆ తర్వాత 67.6 శాతంతో రెండో స్థానంలో ఉన్న తమిళనాడు నుంచి 30,529 మంది, 66.6 శాతంతో మూడో స్థానంలో ఉన్న ఛత్తీస్‌గఢ్ నుంచి 1.04 లక్షల మంది కార్మికులు డేటా బేస్ నుంచి తొలగించబ డ్డారు. అయితే కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మాత్రం ఈ తొలగింపులకు, ఈ-కేవైసీకి సంబంధం లేదని చెప్తోంది.

# ఢిల్లీ పేలుడు.. కారు యజమాని అరెస్ట్

(మొదటి తరువాయి)

**హర్యానా వైద్యురాలి అరెస్ట్**

వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్‌పై దర్యాప్తులో భాగంగా హర్యానాకు చెందిన డాక్టర్ ప్రియాంక శర్మను అరెస్ట్ చేశారు. ఆమె జమ్ముకశ్మీరులోని అనంత్‌నాగ్‌లో ప్రభుత్వ వైద్య కళాశాలలో పని చేస్తున్నారు. జమ్ముకశ్మీరు పోలీస్ కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారులు ఆమెను అరెస్ట్ చేశారు. ఈ నెల 10న ఢిల్లీలోని ఎర్ర కోట వద్ద జరిగిన పేలుడు కేసు దర్యాప్తుతో కూడా ఈ దర్యాప్తుకు సంబంధం ఉంది. అనంత్‌నాగ్ ప్రభుత్వ వైద్య కళాశాలలో గతంలో పని చేసిన అదీల్‌ను ప్రశ్నించిన తర్వాత డాక్టర్ శర్మ పేరు వెలుగులోకి వచ్చింది. టెర్రర్ మాడ్యూల్‌కు లాజిస్టికల్, ఆర్థిక సహకారం అందజేసిన వారి పేర్లు బయటకు వచ్చాయి.

**ప్రజల పైకి మదర్ ఆఫ్ సాతాన్!**

'మదర్ ఆఫ్ సాతాన్' గా పిలిచే ట్రియాసిటోన్ ట్రైపెరాక్సైడ్(టీఏటీపీ)ను ఢిల్లీలోని ఎర్ర కోట వద్ద ఈ నెల 10న ఉపయోగించిన పేలుడులో ఉపయోగించారని పోలీసులు భావిస్తున్నారు. ఈ టీఏటీపీ పొడి కేవలం వేడి వల్ల పేలిపోతుంది. ఈ టీఏటీపీని ఢిల్లీ పేలుడులో ఉపయోగించారా లేదా అనే విషయంలో ఫోరెన్సిక్ నిపుణులు ఇంకా పరీక్షలు నిర్వహిస్తున్నారు. 2017లో బార్సిలోనా దాడులు, అదే ఏడాది మాంచెస్టర్ బాంబు పేలుడు, 2016లో బ్రస్సెల్స్ పేలుళ్లు, 2015 పారిస్ దాడిలో టీఏటీపీని ఉపయోగించారు.

**ఢిల్లీ పేలుడు స్థలంలో 9ఎంఎం బుల్లెట్లు**

సైనికులు మాత్రమే వాడే మూడు 9ఎంఎం బుల్లెట్లు ఘటనాస్థలంలో దొరకటం సంచలనంగా మారింది. ఈ మూడింట్లో ఒక బుల్లెట్ వాడేసినట్టు ఢిల్లీ పోలీస్ వర్గాలు తెలిపాయి. కేసు దర్యాప్తులో ఇది కొత్త కోణాన్ని సృష్టించిందని పోలీసులు భావిస్తున్నారు.

# స్థానికమే కీలకం

(మొదటి తరువాయి)

చర్చించనున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి డిసెంబరు 7 నాటికి రెండేండ్లు పూర్తి కావొస్తున్న నేపథ్యంలో 'ప్రజా పాలన-ద్వితీయ వార్షికోత్సవాల'ను నిర్వహణలు, సభలు, సమావేశాలు, సదస్సుల ఏర్పాట్లు తదితరాంశాలపై ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేయనున్నారు. దీనికి కొనసాగింపుగా 'తెలంగాణ రైజింగ్-2047, విజన్ డాక్యుమెంట్' రూపకల్పన, అందుకోసం తీసుకోవాల్సిన ప్రాతిపదికలు, ఆ డాక్యుమెంట్ ఆధారంగా చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళిక మొదలగు అంశాలపై మంత్రివర్గం చర్చించనుందని ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి.

**పథకాలపై సమీక్ష**

ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేకపోతోందంటూ ప్రతిపక్షాలు విమర్శించినప్పటికీ జూబ్లీహిల్స్‌లో అవేమీ పని చేయలేదని ముఖ్యమంత్రి, మంత్రులు చెబుతున్నారు. తమ రెండేండ్ల పాలనను ఓటు ద్వారా ప్రజలు ఆదరించారని వారు అభిప్రాయ పడుతున్నారు. అందువల్ల రానున్న రోజుల్లో ఇవే పథకాలను మరింత పకడ్బందీగా అమలు చేయటం, ఆరు గ్యారెంటీల్లో మిగతా వాటిపై దృష్టి సారించటం, ఆ మేరకు ఆదాయ వనరుల సమీకరణ, అందుకోసం ఎలాంటి నిర్ణయాలు, చర్యలు తీసుకోవాలి%ౌ% ఇలాంటి ముఖ్యమైన విషయాలపై క్యాబినెట్‌లో చర్చించనున్నారని సమాచారం.

**తెల్లారుజామున క్యాబినెట్ ఎజెండా**

ఏ సంస్థకైనా, ఏ వ్యవస్థకైనా 'సమావేశపు అజెండా' అనేది కీలకం. ఆ మీటింగుకు సంబంధించిన షెడ్యూల్, దాని ఎజెండాలోని ముఖ్యాంశాల సమాచారం కొద్ది రోజుల ముందుగా ఇవ్వటం నిర్వాహకుల ప్రాథమిక విధి. తద్వారా మీటింగులో పాల్గొనే సభ్యులు ఎజెండాలోని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, అధ్యయనం చేయటమనేది ఇక్కడ ముఖ్యోద్దేశం. ఇది సమావేశానికి పరిపూర్ణతను చేకూరుస్తుంది. కానీ రాష్ట్ర మంత్రివర్గ సమావేశపు ఎజెండాను మాత్రం అందుకు భిన్నంగా పంపుతున్నారని సమాచారం. క్యాబినెట్ ముందు రోజు వరకూ ఎజెండా పంపకుండా. ఏ రోజైతే మంత్రివర్గపు భేటీ ఉంటుందో.. అదే రోజు తెల్లారుజామున మూడు నాలుగు గంటలకు దాన్ని పంపుతున్నారని తెలిసింది. అది కూడా రెండొందల నుంచి మూడొందల పేజీలతో కూడిన ప్రతిని పంపుతున్నారు.

## సామాజిక రుగ్మతలపై చైతన్యం

(మొదటి తరువాయి)

హైదరాబాద్ బేగంపేటలోని టూరిజం ప్లాజాలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్రం నలుమూలల నుంచి కవులు, రచయితలు, కళాకారుల నుంచి వందల సంఖ్యలో రచనలు పంపినట్టు అధికారులు మంత్రికి వివరించారు. కథలు, కవితలు, పాటలు, హరికథ, బుర్రకథలకు సంబంధించిన పలు రచనలు అందినట్టు చెప్పారు. ఈ సృజనాత్మక స్పందనపై మంత్రి జూపల్లి హర్షం వ్యక్తం చేశారు. ప్రజల్లో చైతన్యాన్ని మేల్కొలిపే శక్తి కవులు, కళాకారుల్లో ఉంది. వచ్చిన రచనల్లో అత్యుత్తమమైన, ప్రభావవంతమైన, సందేశాత్మక రచనలను మూల్యాంకనం చేసే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి జూపల్లి అధికారులను ఆదేశించారు. సంక్రాంతిలోగా ఈ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపికైన రచనలతో ఒక ప్రత్యేక వివిధ కళా రూపాల్లో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి తదుపరి కార్యచరణను రూపొందించాలని సూచించారు. సమాజహితం కోసం సేవ చేస్తున్న ప్రతి రచయితను, కళాకారుడిని ప్రభుత్వం గౌరవించేందుకు ఇప్పటికే చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం రెండిటిని సమానంగా తీసుకోవాలి

**- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**



**అక్షరవేదం/వనపర్తి:** చిన్నారి రుద్రాణి కూచిపూడి నృత్యం అందరిని ఆకట్టుకుంది చిట్యాల మహాత్మ జ్యోతిబాపూలే సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో అండర్ 14 ,అండర్ 17 స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు.విద్యార్థుల చేత గౌరవ వందనం స్వీకరించారు.చిన్నారెడ్డి మాట్లాడుతూవనపర్తి నియోజకవర్గం ఒక విద్య కే ప్రాముఖ్యం కాకుండా ఆటలకు ప్రాముఖ్యం గల నియోజకవర్గమని అన్నారు .క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని కూటమికి కుంగిపోకుండా మరింత శ్రమించి గెలుపు దిశగా అడుగులు వేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వంప్రతిభవంతులైన క్రీడాకారులను వెలుగులోకి రావడానికి మంచి వసతులు కల్పించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. క్రీడాకారులు దృఢంగా ,శక్తివంతంగా ఉండాలంటే పౌష్టికాహారం చాలా ముఖ్యమని ఆ విధంగా ఉండేందుకు రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మెస్ చార్జీలను పెంచి క్రీడాకారులు దృఢంగా శక్తివంతంగా ఉండటానికి కృషి చేసిందని తెలిపారు.క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి పాఠశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో వనపర్తి నియోజకవర్గం నుంచి ఒలంపిక్స్ లో ఆడెందుకు విద్యార్థులను తీర్చిదిద్దాలని వ్యాయామ ఉపాధ్యాయులకు విజ్ఞపించారు. చిన్నారి రుద్రాణి కూచిపూడి నృత్యం ఆన్లైన్లో చూసి నేర్చుకొని చాలా చక్కగా చేసిందని భవిష్యత్తులో మంచి కూచిపూడి కళాకారుని కావాలని ఆశీర్వదించారు.కార్యక్రమంలో వనపర్తిపట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి మండల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, ఎంట్ల రవి ,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు .

# రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ మెదరి మహేంద్ర సంఘం

**- మేదరి కులం నుంచి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జోర్రిగల శ్రీనివాస్.**




**అక్షర వేదం/ హైదరాబాద్** విద్యా ఉద్యోగ మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు సాధన కోసం బిసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అంచెల అంచెలుగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్న విషయం మీ అందరికీ తెలిసిందే.అందులో భాగంగా ఈ రోజు బషీర్ బాగ్ లో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి లోయర్ ట్యాంక్ బాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు బిసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమం నిర్వహించింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజి పార్లమెంట్ సభ్యులు వి హనుమంత్ రావు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ బిసి జాయింట్ యాక్షన్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ జాజుల శ్రీనివాస్ గౌడ్,వివిధ బిసి కుల సంఘాల నాయకులు ,విద్యార్థులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిసి జాయింట్ యాక్షన్ కమిటీ స్టేట్ కన్వీనర్ జోర్రీగల శ్రీనివాస్, రాజకీయ చైతన్య వేదిక అధ్యక్షులు బొల్లం చంద్రమౌళి నాయకులు నందికంటి సాయి కుమార్ గారలు పాల్గొన్నారు. ఈసందర్భంగా జోర్రీగల శ్రీనివాస్ మాట్లాడుతూ... బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ అందులో ఏ బి సి డి వర్గీకరణ చేయాలని లేకపోతే మెదరి వంటి అత్యంత వెనుక బడిన కులాల వారికి అన్యాయం జరుగుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటం మాదిరిగా బిసి రిజర్వేషన్ల సాధన కోసం జరిగే పోరాటాలలో అన్ని బిసి కులాలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు

# జర్నలిస్టుల ఐక్యతకు ప్రాధాన్యం

**- వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్.**







**అక్షర వేదం/కరీంనగర్: నవంబర్ 16,** తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల ఐక్యతకు ప్రాధాన్యం ఇస్తామని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కరీంనగర్ సప్తగిరి కాలనీ ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో డబ్ల్యూజేఐ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యల సాధనే లక్ష్యంగా డబ్ల్యూజేఐ పని చేస్తుందన్నారు. జాతీయ స్థాయిలో 17 రాష్ట్రాలలో కార్యకలపాలు కొనసాగిస్తున్న డబ్ల్యూజేఐ తెలంగాణలో బలమైన శక్తిగా రూపుదిద్దుకుంటోందన్నారు. క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం సంఘం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని రావికంటి శ్రీనివాస్ వెల్లడించారు. కొన్ని యాజమాన్యాలు జర్నలిస్టులకు వేతనాలు ఇవ్వడం లేదన్న విషయంపై లేబర్ కమిషన్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఓ వైపున యూనియన్ నిర్మాణం కోసం కృషి చేస్తూనే మరో వైపున జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమాలు చేస్తున్న ఘనత డబ్ల్యూజేఐకే దక్కిందని రావికంటి శ్రీనివాస్ వివరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరు కరుణాకర్, అనిల్ దేశాయ్, కార్యదర్శి శివనాథుని ప్రమోద్ కుమార్, కార్యవర్గ సభ్యుడు టి.సత్యనారాయణ పాల్గొన్నారు.

**డబ్ల్యూ జే ఐ కరీంనగర్ నూతన శాఖ ఏర్పాటు**

బి ఎం ఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ కరీంనగర్ జిల్లా నూతన శాఖ కార్యవర్గం ఆదివారం ఏర్పాటయింది. స్థానిక సప్తగిరి కాలనీలోని ఎస్ ఆర్ ఆర్ బాంకెట్ హాలులో జరిగిన సమావేశంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దారం జగన్నాథరెడ్డి(భారత శక్తి), ప్రధాన కార్యదర్శిగా గుడాల శ్రీనివాస్ (దిశ), ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# హైటెక్ వ్యభిచార స్థావరంపై పోలీసులు శనివారం రాత్రి మెరుపుదాడి చేసి,'పత్తిపాక రోడ్ లోని సెక్స్ రాకెట్' గుట్టును రట్టు చేశారు.

**అక్షర వేదం/మహబూబాబాద్ జిల్లా కేంద్రం, నెహ్రూ సెంటర్,పత్తిపాక :-నవంబర్ 16.** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పట్టణ నడిబొడ్డున గుట్టుచప్పుడు కాకుండా.., అత్యంత రహస్యంగా నడుపుతున్న హైటెక్ వ్యభిచార స్థావరంపై పోలీసులు శనివారం రాత్రి మెరుపుదాడి చేసి, 'పత్తిపాక రోడ్ లోని సెక్స్ రాకెట్' గుట్టును రట్టు చేశారు..ఈ ఆకస్మిక దాడిలో వ్యభిచారకేంద్రం నిర్వహిస్తున్న ప్రధాన నిర్వాహకురాలితో పాటు ఐదుగురు మహిళలను పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు సమాచారం.మహబూబాబాద్ లో కొన్ని రోజులుగా వ్యభిచార కార్యకలాపాలు పెరుగుతున్నాయనే ఫిర్యాదులతో డీఎస్పీ తిరుపతిరావు ఆ..వైపుగా దృష్టి సారించారు. విశ్వసనీయ సమాచారంతో టౌన్ సీఐ మహేందర్ రెడ్డికి పక్కా వ్యూహంతో దాడికి దిగాలని ఆదేశాలు జారీ చేశారు. రంగంలోకి దిగిన పోలీస్ బృందం, నెహ్రూ సెంటర్ సమీపంలో పత్తిపాక రోడ్ లో ఉన్న వ్యభిచార గృహంపై శనివారం అర్ధరాత్రి దాటాక దాడులు నిర్వహించారు. ఈ..వ్యభిచార దందా మహబూబాబాద్ పట్టణం నడిబొడ్డున, జనసంచారం ఎక్కువగా ఉన్న రద్దీప్రాంతంలోనే కొనసాగుతోంది. నిఘా పెట్టి దాడి నిర్వహించిన పోలీసులు, సంఘటనా స్థలం నుంచే ప్రధాన నిర్వాహకురాలు, వ్యభిచారంలో పాల్గొంటున్న ఐదుగురు మహిళలను అరెస్ట్ చేశారు. వీరిలో కొందరు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వ్యభిచార గృహాన్ని సీజ్ చేసి, వారి నుంచి సెల్‌ఫోన్‌లు, నగదు వంటి కీలక వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది..

**పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..**

మహబూబాబాద్ ను కేంద్రంగా చేసుకుని జరుగుతున్న, ఇప్పుడిప్పుడే పెరుగుతున్న ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలను ఆదిలోనే కట్టడి చేయాల్సిన అవసరం ఉంది...

# తెలంగాణ చరిత్రలో అందెశ్రీ పాటలు చిరస్మరణీయం

**బోడుప్పల్లో 352వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల**
**ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొత్త కిషోర్ గౌడ్**
**ప్రజాకవి అందెశ్రీ కి అంబేద్కర్ సంఘం సభ్యుల శ్రద్ధాంజలి**
**అందెశ్రీ పాట తెలంగాణ ఉద్యమానికి ఊపిరి మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్.**





**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/ మేడిపల్లి: బోడుప్పల్, నవంబర్ 16,** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 352వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. అదేవిధంగా ప్రజా కవి, వాగ్గేయకారుడు అందెశ్రీ చిత్రపటానికి పుష్పాంజలు ఘటించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ పాల్గొని అందెశ్రీ రచనలను,ఆయన చేసిన సేవలను, తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ పాటల ప్రాముఖ్యతను స్మరించుకున్నారు. అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో తెలంగాణ పాటలకు, ఆటలకు ప్రత్యేక స్థానం ఉందని, అందెశ్రీ పాట తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిందని, అతి సాధారణ స్థాయి నుండి ప్రజా కవిత అందెశ్రీ మహోన్నత స్థానాన్ని సంపాదించుకున్నారని, తెలంగాణ చరిత్ర ఉన్నంతవరకు అందెశ్రీ పాట నిలుస్తుందని నత్తి మైసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రాపోలు శ్రీరాములు, గరుగుల యాకయ్య, చిల్ల అంజయ్య మైసగళ్ళ జానీ కుమార్, వై శ్రీనివాస్, జడ శ్రీనివాస్, యేసు రాజు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ల కార్తీకమాస వన భోజన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి




**అక్షర వేదం/ జోగులాంబ గద్వాల:** రెడ్ల కార్తికమాస వనభోజన మహోత్సవము కార్యక్రమంలో బిజెపి యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూరెడ్ల లో ఉన్న పేద రెడ్లను గుర్తించి ఆదుకోవాలని అన్నారు..పది మందికి ఆదర్శంగా నిలవాలని అన్నారు.. కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాలలో కూడా పేద వాళ్ళు ఉన్నారని గుర్తించి వారికి ఈ డబ్ల్యూ ఎస్ ద్వారా 10 % రిజర్వేషన్ తీసుకు వచ్చిన ఘనత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వారిదని అన్నారు.. ఐక్యమత్యంగా ఉండి అందరికీ ఆదర్శంగా నిలవాలని అన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి, జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి ,మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు బాలేశ్వర్ రెడ్డి, అశోక్ రెడ్డి కోట్ల వీరేశ్ రెడ్డి,గీత రెడ్డి,మరియు తపస్ శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.


# మిర్దొడ్డి సుప్రియ-సేతు దంపతులకు ప్రముఖుల శుభాకాంక్షలు



**హైదరాబాద్, నవంబర్ 16 (అక్షర వేదం) :** కేంద్ర రక్షణ శాఖలో సైంటిస్టుగా పనిచేసిన కీ.శే.మిడిదొడ్డి ప్రేమ్ నారాయణ ముదిరాజ్ సుజాత దంపతుల పుత్రిక సుప్రియ, సేతుల వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కోర్టు మాజీ చైర్మన్ జస్టిస్ వామన్ రావు, తెలంగాణ మేధావుల ఫోరమ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బి.వెంకటేష్, పి.శాంతాబాయి, పి.వెంకట దుర్గా ప్రసాద్ రావు, ప్రముఖ సంఘ సేవకులు పటేల్ సదానంద యాదవ్, సేనాపతి చంద్రశేఖర్, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిగ ఉజ్వల్ చందర్, పివి.శ్రీనివాస్, పి.వెంకట గాంధీ, బాబు బాబాయ్, పి.వి.సురేంద్ర, డాక్టర్ సంతోష్ రెడ్డి, డాక్టర్ ప్రత్యూష, నాగరాజు, ప్రముఖ న్యాయవాది మాసుల ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# యాదవులు అన్ని రంగాలలో రాణించాలి

**-బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డా.దాసరి అజయ్ కుమార్ యాదవ్**



**హైదరాబాద్, నవంబర్ 16 (అక్షర వేదం) :** యాదవులందరూ సంఘటితం కావాలని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని వాటర్ ఫ్రాంట్ రిసార్ట్ లో రిటైర్డ్ ఐఏఎస్ విష్ణు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ సమాజ మేలు కోరే వారు యాదవులన్నారు. యాదవులు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఉన్నత స్థానానికి చేరుకోవాలన్నారు. వన భోజనాలు కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. వన భోజనాలు, పండుగలు ఏర్పాటు చేసుకోవడం వల్ల యాదవులల్లో ఐక్యత ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలోయాదవ వక్తలు సుధాకర్ యాదవ్, నరేందర్ యాదవ్, గోవింద్ రాజ్ యాదవ్, అఖిల భారత యాదవ సేవా సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బోయిని మహేష్ యాదవ్, పలువురు యాదవ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# గోర్ సేన కార్యకలాపాలు మరింత బలోపేతం

**- గోర్ సేవ హైదరాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీగా దారావత్ మంజిలాల్**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/ మేడిపల్లి: చెంగిచెర్ల,నవంబర్ 16,** గోర్ సేన నేషనల్ ప్రెసిడెంట్ సందేశ్ చౌహాన్ నాయక్, దారావత్ మంజిలాల్ సామాజిక సేవ, సేవాభావం, సమాజ లో చేస్తున్న కృషిని గుర్తించి,హైదరాబాద్ జిల్లా గోర్ సేన జనరల్ సెక్రటరీగా నియమించారు.ఈ నియామకంతో గోర్ సేన కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని, సమాజ సేవలో కొత్త దిశగా ముందుకు సాగుతాయని గోర్ సేన నాయకత్వం విశ్వాసం వ్యక్తం చేసింది తెలిపారు. ఈ సందర్భంగా దారావత్ మంజిలాల్ కి ఈ కొత్త బాధ్యతలపై గోర్ సేన తరపున హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశంకు హాజరైన కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి



**బచ్చన్నపేట నవంబర్ 16 (అక్షరవేదం)** మండలంలో కేసిరెడ్డిపల్లి గ్రామంలో నిర్మాణం పూర్తి అయిన చల్ల రేణుక ఇంటి గృహప్రవేశనికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ఆదివారం హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్నారు అనంతరం బచ్చన్నపేటకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లగోని బాలకిషన్ గౌడ్, సోదరుడు నల్లగోని శ్రీనివాస్ గౌడ్, మరణించగా అతనికి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న,మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ మాసూద్ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్, మల్లారెడ్డి, జ్యోతి భాస్కర్, నారాయణరెడ్డి, దతరపు నరేష్, గుర్రం బాలరాజు, రమేష్ నగేష్, కరుణాకర్ రెడ్డీ, మహాత్మా చారీ,రాజేష్,అరవింద్, తిరుపతి రెడ్డి, హరీష్, కావ్య రెడ్డీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ పత్రికా దినోత్సవం శుభాకాంక్షలు

**డి.ఎస్.ఎఫ్.ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్......!**



**అక్షర వేదం/మహబూబాబాద్ జిల్లా:-నవంబర్ 16.** శుభాకాంక్షలు: డాక్టర్ వివేక్ (జాతీయ అధ్యక్షుడు, డి.ఎస్.ఎఫ్.ఐ) దేశంలోని పాత్రికేయులు మరియు మీడియా సిబ్బంది అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పాత్రికేయుల పాత్ర గురించి ప్రస్తావన: నిజం కోసం నిలబడి, నిష్పక్షికంగా వార్తలను అందించడంలో మీడియా పోషించే కీలక పాత్రను ఆయన కొనియాడారు. ఆకాంక్ష: మీడియా స్వేచ్ఛగా మరియు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

# సమరశీల పోరాటాలకు వేదిక సిఐటియు

**రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి**
**నవంబర్ 28,29 తేదీల్లో సిఐటియు జిల్లా మహాసభ**
**జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్**




**అక్షర వేదం /మరిపెడ:-నవంబర్ 16** సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రంలో సమరశీల పోరాటాలు నిర్వహించడం ద్వారా అనేక విజయాలు సాధించినట్లు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి అన్నారు. ఆదివారం మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో సిఐటియు మండల విస్తృతస్థాయి సమావేశం కొండా ఉప్పలయ్య, కుమ్మరికుంట్ల జ్యోతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట ఉపేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల కష్టజీవుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక సంఘం సిఐటియు అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి, భవన నిర్మాణ కార్మిక సంఘం, మున్సిపాలిటీ అండ్ గ్రామపంచాయతీ కార్మికులు, వీఆర్ఏ, ఫీల్డ్ అసిస్టెంట్, కారోబర్లు, ఆశా వర్కర్లు, హమాలి కార్మికులు, ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘాలు, కార్మిక కర్షక ఉద్యోగ సంఘాల పక్షాన నిరంతరం పోరాడుతుందని తెలిపారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి వారి హక్కులను కాల రాస్తున్నారని వారు ఆరోపించారు. ఇన్నేళ్ల కాలంలో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఒక్క పారిశ్రామిక రంగాన్ని ప్రారంభించి కార్మికులకు ఉపాధి కల్పించిన పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక హక్కుల కోసం నిలబడవలసిన ప్రభుత్వాలు వారికున్న హక్కులను తొలగిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో రైతు, కార్మికులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను అమలులోకి తీసుకొచ్చి కార్మికులకు పని గంటలు పెంచి కార్మిక వేతనాలను కుదించిందని కార్మికులను హరి గోస పెడుతున్నారని ఆరోపించారు. ఇటీవల కాలంలో జరిగిన దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయని వివరించారు.

**-మరిపెడలో28,29 తేదీల్లో సిఐటియు జిల్లా మహాసభలు**

సమస్యల పోరాటాల వేదిక సిఐటియు మహబూబాద్ జిల్లా నాలుగవ మహాసభలు మరిపెడ పట్టణ కేంద్రంలోని నవంబరు 28న స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్టు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట ఉపేందర్ వెల్లడించారు. ఈ మహాసభల కోసం జిల్లా కార్మిక వర్గంతో పాటు మరిపెడ మండలం, పట్టణ ప్రజలు వ్యాపారస్తులు కార్మిక కర్షక ఉద్యోగులు కార్మికులు విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బెస్త సంపూర్ణ మండల కన్వీనర్ దుండి వీరన్న, మండల నాయకులు మల్సూర్, భిక్షం, ముత్తయ్య, వెంకన్న, వాసు, సైదులు, వెంకన్న, జామూర్తి, లీలాబాయి, కవిత తదితరులు పాల్గొన్నారు.

# కేజీ.కే.ఎస్ రాష్ట్ర మహా గర్జన సభ కు వేలాదిగా తరలిరండి

**రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ**
**పోరాటాలతోనే హక్కులు సాధ్యం - గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు**






**అక్షర వేదం /హన్మకొండ జిల్లా,రాంపూరం గ్రామం :-నవంబర్ 16.** కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా నవంబర్ 28వ తేదీన సూర్యాపేటలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నామని రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ ప్రకటించారు. ఈ మహాసభకు రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిమంది గీత కార్మికులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.హన్మకొండ జిల్లా రాంపూర్ గ్రామంలో జిల్లా అధ్యక్షులు గౌని సాంబయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా 2వ మహాసభలో పాల్గొన్న రమణ, జెండా ఆవిష్కరణ చేసి అనంతరం భారీ బైక్ ర్యాలీను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు ం"బహిరంగ సభ అనంతరం నవంబర్ 29, 30 తేదీల్లో జరిగే ప్రతినిధుల మహాసభలో గీత కార్మికుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణను నిర్ణయిస్తాం" అని తెలిపారు. 1957లో ఏర్పాటైన కల్లుగీత కార్మిక సంఘం 68 ఏళ్ల పోరాటంలో సొసైటీలు, టి.ఎఫ్.టీ.లు, పెన్షన్, ఎక్స్‌గ్రేషియా వంటి హక్కులను సాధించుకున్నప్పటికీ ఇంకా అనేక సమస్యలు పరిష్కారం కావాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో దాదాపు5 లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న గీత వృత్తికి ప్రభుత్వం పట్టింపులేకుండా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వం గీత కార్మికుల కోసం ఒక్క సంక్షేమ పథకం కూడా ప్రవేశపెట్టలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఏదీ అమలు చేయలేదని రమణ ఆవేదన వ్యక్తం చేశారు.

**డిమాండ్లు:**

గీత కార్మికుల పెన్షన్‌ను ?4,000కి పెంచాలి,ఎక్స్‌గ్రేషియాను ?10 లక్షలకు పెంచాలి,ప్రతి కార్మికుడికి కాటమయ్య రక్షణ కవచం వెంటనే ఇవ్వాలి,పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలి,నీరా, తాటి ఈత ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలి.జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ, జిల్లాలో గీత కార్మికుల సమస్యలపై చర్యలు తీసుకోవాలని కోరారు. సూర్యాపేటలో జరిగే రాష్ట్ర సభకు జిల్లావారీగా కనీసం పది వేల మంది హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న మెమోరియల్ ట్రస్టు ఛైర్మన్ తాళ్లపల్లి రామస్వామి గౌడ్, సామాజిక వేత్త,గోపా డివిజనల్ అధ్యక్షులు చిలివేరు సమ్మీ గౌడ్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్, రవి, జనగాని సాయి కుమార్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న రాధ ,రాధని పరామర్శించి త్వరగా కోలుకోవాలని విజ్ఞప్తి రామకృష్ణ ను ఓదార్చుతు పరామర్శించిన

**- డోర్నకల్ ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్, డిప్యూటి స్పీకర్..**



**అక్షర వేదం/ఖమ్మం:- నవంబర్ 16.** డోర్నకల్ దిశ రిపోర్టర్ రామకృష్ణ సతీమణి రాధ ని ఖమ్మంలోని ప్రైయివేట్ హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించిన ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్, కాలం రవీందర్ రెడ్డి, శిలం శ్రీనివాస్, కోటిలింగం, ఆంగోత్ వెంకన్న, రవి, పగడాల మధు, అశ్వక్, జామల తదితరులు.

# బాలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన

**- డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి**



**అక్షరవేదం/వనపర్తి:** గోపాల్ పేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆటో లక్ష్మణ్ తండ్రి బాలయ్య మరణించిన విషయం తెలుసుకొని లక్ష్మణ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఏఐపిసి అధ్యక్షుడు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి . బాలయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. బాలయ్య లేని బాధ నుంచి కోలుకొని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవన్న యాదవ్ ,యాదయ్య, వనపర్తి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమ్మద్ మియా, వనపర్తి జిల్లా ఏఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున,వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి మండల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్,సీనియర్ నాయకులు ఎంట్ల రవి ,పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మావోలు వామపక్ష పార్టీలు ఏకం కావాలి: చాడ







**ప్రజా స్వామ్య బద్ధంగా హక్కుల సాధన కోసం పోరాడుదాం.**
**త్యాగాలు కమ్యూనిస్టులవి భోగాలు మతోన్మాదులవి.**
**ప్రజా పోరాటాల పార్టీ సిపిఐ.**
**సిపిఐ వందేళ్ల ముగింపు సభను విజయవంతం చేయాలి .**
**సిపిఐ నేతలు చాడా వెంకట్ రెడ్డి, తక్కళ్ళపెల్లి శ్రీనివాస రావు లు.**

**అక్షరవేదం /గోదావరిఖని: నవంబర్16**
దేశంలో ప్రజా, కార్మికుల హక్కుల సాధన కోసం, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజా స్వామ్య బద్ధంగా పోరాటాలు నిర్వహించేందుకు మావోయిస్టులు, వామపక్ష పార్టీలు ఏకం కావాల్సిన అవసరం ఉందని సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపెల్లి శ్రీనివాస రావు లు పేర్కొన్నారు. సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి 22 వరకు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని జోడేఘాట్ నుంచి భద్రాచలం వరకు జరిగే బస్ జాతా ఆదివారం గోదావరిఖని కి చేరుకుంది. ముందుగా సిపిఐ, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు బస్ జాతా కు గంగానగర్ వద్ద స్వాగతం పలుకుతూ అక్కడ నుంచి గోదావరిఖని మెయిన్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీగా వచ్చి బస్ జాతా లో ఉన్న నాయకులకు సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో పూలదండలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. చాడా వెంకట్ రెడ్డి, తక్కళ్ళపెల్లి శ్రీనివాస రావు లు మాట్లాడుతూ... దేశంలో ఎర్ర జెండా నీడన పని చేస్తున్న మావోయిస్టులు, వామపక్ష పార్టీలు ఐక్యంగా లేక విడిగా ఉండి ఉద్యమాలు చేయడం వల్ల మతోన్మాద పార్టీ లు భోగాలు అనుభవిస్తూ ప్రజలను, కార్మికుల ను అనేక విధాలుగా నష్టం చేస్తున్నాయని, త్యాగాలు కమ్యూనిస్టులవి భోగాలు మతోన్మాదులవి అని వారు పేర్కొన్నారు. అందుకే ప్రజా, కార్మికుల హక్కుల సాధన కోసం మావోయిస్టులు, వామపక్ష పార్టీలు ఏకం కావాల్సిన అవసరం ఉందని సిపిఐ వంద సంవత్సరాల సందర్భంగా పిలుపునిచ్చారు. దేశంలో వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిపిఐ పార్టీ ఇప్పటివరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ ప్రజల ఆదరణ పొందిందని సిపిఐ త్యాగం వెలకట్టలేనిదని నిజాం పాలనకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐ పార్టీ కి ఉందని వారు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం, సాయుధ పోరాటాలు నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి దక్కిందని వారు తెలిపారు. అదేవిధంగా కోల్ బెల్ట్ ప్రాంతంలో ఉన్న సింగరేణి కార్మికులకు చెందిన అనేక సమస్యలపై నిరంతరం పోరాటం నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉన్నదని వారు అన్నారు. 2025 డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే వంద సంవత్సరాల ముగింపు సభను విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశాన్ని కార్పొరేట్ లకు తాకట్టు పెడుతుందని అదేవిధంగా నిత్యావసర ధరలు అనేక ప్రజా సమస్యలు పట్టించుకోకుండా హిందుత్వం ఏజెండగా పనిచేస్తుందని అలాగే ప్రజల కోసం పనిచేస్తున్న నక్సలైట్ పార్టీ నాయకులను పట్టుకొని చంపుతున్నారని అడివిలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పి కనీసం ఉద్యోగాలు లేక నిరుద్యోగులు , యువకులు ప్రజలు పట్టణాల్లో కూలీలుగా మారారని వారు అన్నారు. దేశంలో అన్ని ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరిస్తూ ప్రశ్నించే గొంతులను అర్బన్ నక్సలైట్ పేరుతో అరెస్టు చేయడం ఎన్కౌంటర్లు చేయడం జరుగుతుందని వారు అన్నారు. అదేవిధంగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్, తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు కన్నం లక్ష్మి నారాయణ, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు, మహిళా సమాఖ్య నాయకురాలు మడికొండ ఓదెమ్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపూరి సూర్య, నాయకులు ఎల్ ప్రకాష్, కందుకూరి రాజారత్నం, తాళ్ళపెల్లి మల్లయ్య, మాటేటి శంకర్, ఆసాల రమ, తొడుపునూరి రమేశ్ కుమార్, వై.లెనిన్, ఎం.ఎ.గౌస్, ఆర్ లక్ష్మణ్, పడాల కనకరాజు, శేఖర్, కరీం, తిరుమల, ఏ.వి.ఎస్ ప్రకాశ్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యాచకులు లేని సమ సమాజ స్థాపనెన్నడో?



అనాథలు అభాగ్యులూ...
ఏ ఆసరాలేని ఆపద్బాంధవులు!
బతుకు జీవన గమనంలో
ఏ అవాంతరమో! ఏ విధి వైపరీత్యమో!
ఎక్కడో ఏర్పడిన ఏ అపశృతి ప్రభావమో!
ఏ కర్మ ఫలితమో?ఈ జన్మలో పరీక్ష?
గూడూ,గుడ్డలేమితనం సరేసరి!
కనీసం కూడూ దొరకని ఓ దయనీయ స్థితి?
ఆత్మాభిమానం అడ్డుపడినా!
సభ్య సమాజం ఛీదరించుకున్నా?
అన్నమో!రామచంద్రా!అనే ఆర్తులు
మనిషి స్వార్థపు ఛాయల పుణ్యమాని
అణిచివేతకు,అగచాట్లకు గురౌతున్నారు!
విధి వైపరీత్యమో! ఏమో! గానీ
విధివంచితులౌతున్నారు!
అంగవైకల్యం వారి జన్మతః పాపమైంది!
చేయి చాపే ధీనస్థితిలోకి నెట్టివేయబడింది!
యాచకవృత్తికి పురికొల్పింది!
సోమరితనంతో సహవాసం చేసే,
ప్రబుద్ధులైన ఆకతాయిల
చిల్లర ప్రవర్తనాశైలితో
లేని వైకల్యాన్ని ఉన్నట్టుగా
ఓ వంకను జోడించి
భిక్షను ఓ వృత్తిగా చేసి
ఆశ్రయిస్తున్నారు అనుసరిస్తున్నారు!!
ఇలాంటి వారికి చెంప దెబ్బ కావాలి!
నగదు రహిత దానధర్మమనే మార్గం !
ప్రధాని మదిలో మెదిలిన ఈ సదాశయం!
సదా ఆచరణీయం!సర్వత్రా హర్షణీయం!!
అసలు యాచక వృత్తిరహిత
సమ సమాజ స్థాపన జర్గాలి!!

పరాంకుశం రఘు నారాయణ
గ్రామం :తొర్రూరు
మహబూబాబాద్ జిల్లా
చరవాణి సంఖ్య: 9949749987

# జిల్లెల ప్రవీణ్ రెడ్డి ని పరామర్శించిన

## - డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి




**అక్షరవేదం/వనపర్తి:**
గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జిల్లెల ప్రవీణ్ రెడ్డి వనపర్తి నుంచి జయన్న తిరుమలాపురం వెళ్లే సమయంలో చిన్నపిల్లవాడు సైకిల్ పై వేగంగా రోడ్డుపైకి రావడంతో పిల్లవాని తప్పించే క్రమంలో ప్రమాదానికి గురి అయ్యి జిల్లా ఏరియా ఆసుపత్రిలో శాస్త్ర చేయించుకొని ఇంటిదగ్గర రెస్ట్ తీసుకుంటున్న ప్రవీణ్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ఏఐపిసి అధ్యక్షుడు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పరామర్శించారు. ప్రవీణ్ ను పౌష్టికాహారం తీసుకుని త్వరగా కోలుకోవాలని సూచించారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు దేవన్న యాదవ్, వనపర్తి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమద్ మియా, వనపర్తి జిల్లా ఏఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున,వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి మండల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, సీనియర్ నాయకులు ఎంట్ల రవి, పెద్దమందడి మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# చింత వెంకన్న ను పరామర్శించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్



**అక్షర వేదం/మరిపెడ:-నవంబర్ 16.**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న,కు గాలి బ్లాడర్ స్టోన్స్ సర్జరీ చికిత్స జరిగింది. అని తెలుసుకొని అనంతరం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మూడో వార్డు సీతారాంపురం కాలనీలో ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న మరిపెడ మండల ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న, ను పరామర్శించిన, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్,ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని, వైద్యుల సూచనల ప్రకారం సమయానుసారంగా మందులు వాడుతూ విశ్రాంతి తీసుకోవాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్.తగు సూచనలు తెలిపారు, వారి వెంట, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి ఆయూబ్ పాషా, మరిపెడ మున్సిపల్ మూడో వార్డు మాజీ కౌన్సిలర్ రేఖ లలిత వెంకటేశ్వర్లు, వీరబోయిన మురళి, జర్పుల కాలు నాయక్, పానుగోతు వెంకన్న, బాలాజీ , కెలోత్ వస్రాం, శ్రీను, అరవింద్, చింత వెంకన్న కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థుల అవస్థలు.




**అక్షర వేదం /కొత్తగూడ మండలం :-నవంబర్ 16 .**
గత నాలుగు రోజుల నుండి ఏకలవ్య పాఠశాలలో ఉప్పు కారంతో కూడిన భోజనం తిని కడుపులో మంటతో పిల్లలు అవస్థలు పడుతున్నారు. పాఠశాలకు కూరగాయల పంపిణీ టెండర్ అయిపోయి 15 రోజులు గడిచిన అప్పటినుండి నేటి వరకు కూరగాయలు తెప్పించకుండా అందుబాటులో ఉన్న ఎల్లిపాయ కారం తో భోజనం పెట్టి చేతులు దులుపుకుంటున్నారు ఈ పాఠశాల అడవి ప్రాంతంలో ఉండటంవల్ల పిల్లలు బయటకు రాలేక ఎవరికి చెప్పుకోలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు నిన్న జరిగిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు నిలదీసినప్పటికీ పాఠశాల యాజమాన్యం మౌనంతో ఉండడం చర్చనీయాంశంగా మారింది చివరికి ఈరోజు పేరెంట్స్ కమిటీ సభ్యులు వస్తున్నారని గుడ్డుతో కూడిన భోజనం పెట్టడంతో ఆ భోజనంలోనే పురుగులు రావడంతో పేరెంట్స్ వాళ్లు కూడా అట్టి భోజనాన్ని బయటపడేసి ఉపాధ్యాయులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉండగా ఏకలవ్య స్కూలు ఇంగ్లీష్ మీడియం అయినప్పటికీ ఉత్తర భారతదేశం నుండి వచ్చిన ఉపాధ్యాయులు పూర్తిగా హిందీలోనే బోధిస్తున్నారని ఈ భాష ఈ ప్రాంత విద్యార్థులకు అర్థం కాకపోవడం తో విద్యార్థులు చదువులు అప్పటికంటే ఇప్పుడు బాగాలేవు అని విధ్యార్దులు వాపోతున్నారు.

# మెడిసిన్ లో రాష్ట్ర స్థాయిలో తొమ్మిదో ర్యాంకు సాధించిన సహానా రెడ్డికి సన్మానం

**అక్షర వేదం/మంథని,నవంబర్16:**
మంథని రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పీజీ జనరల్ మెడిసిన్ లో స్టేట్ తొమ్మిదో ర్యాంకు సాధించిన మాజీ జెడ్పిటిసి మూల సరోజన,పురుషోత్తం రెడ్డి కుమార్తె డాక్టర్ సహానా రెడ్డిని ఆదివారం రోజున రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు సురేందర్ రెడ్డి,పాలకవర్గం ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని రెడ్డి సంక్షేమ భవనంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులందరూ మాట్లాడుతూ సహానా రెడ్డిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా



తీసుకోవాలన్నారు.వారి సేవలను ఈ మంథని ప్రాంతానికి అందించాలని పిలుపునిచ్చారు.ఈ సన్మానాన్ని ఉద్దేశించి డాక్టర్ సహానా రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన నేను పట్టుదలతో ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో డాక్టర్ వృత్తిని ఎంచుకున్నానని పేదలకు సేవ చేయడమే నా ధ్యేయమని,మంథని ప్రాంత ప్రజలకు నా వంతు సేవ చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు ముసుకుల సురేందర్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు ఎమ్మెస్ రెడ్డి, ఏలుకూరి సత్య నారాయణరెడ్డి,మూల శేఖర్ రెడ్డి,బయ్యపు మురళీధర్ రెడ్డి,టీవీ సత్య నారాయణ రెడ్డి,మాజీ జెడ్పిటిసి మూల సరోజన పురుషోత్తం రెడ్డి,డిగంబర్ తదితరులు పాల్గొన్నారు..

### మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో మాలి ప్రతాప్ సింగ్ శిరీష జ్యూయలరి షాపును ప్రారంభించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే



**అక్షర వేదం/ మరిపెడ మండల కేంద్రం:-నవంబర్ 16.**
శిరిష జ్యూయలరీ షాపు ను ప్రారంభించిన శ్రీ డిఎస్ రెడ్యా నాయక్ గుడిపూడి నవీన్ , గుగులోతు వెంకన్న, జర్పుల కాలు నాయక్ , పానుగోతు వెంకన్న, జాటోతు బాలాజీ ,పేపర్ శ్రీను ,కేలోత్ వస్రాం నాయక్ ,బాలాజీ ,బోడ రూప్ల ,శ్రీను ,బోడ రెడ్డి,రాందాస్ , మక్సుద్ .


## బొగ్గు గనులు సందర్శించిన జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్



**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్16**
రామగుండం ఏరియా జిడికే 11ఇంక్లైన్ గని ని ఆదివారం జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్ పర్సన్ కిషోర్ మక్వాన, సభ్యులు వడ్డేపల్లి రాంచందర్, లవకుష్ కుమార్, సెక్రటరీ గూడె శ్రీనివాస్, హైదరాబాద్ రీజినల్ ఆఫీసర్ డైరెక్టర్ సునీల్ కుమార్, సింగరేణి డైరెక్టర్ తిరుమల్ రావు సందర్శించారు. ఆర్జీ1 జిఎం లలిత్ కుమార్ ఘన స్వాగతం పలికారు. భూగర్భ గనిలోకి చైర్ కార్ ద్వారా 2 సీం 32 లెవల్ వద్ద బొగ్గు వెలికి తీయడం, ఉద్యోగులు పని చేయు విధానం తదితర వివరాలను అధికారులు వివరించారు. ఈ కార్యక్రమములో జిఎం పర్సనల్ కవిత నాయుడు, గని ఏజంట్ చిలుక శ్రీనివాస్, మేనేజర్ బి మల్లేశం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్ర,పలపుష్పాలంకరణ వేడుకకు హాజరై ఆశీస్సులు అందజేసిన

**టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, ఈనాడు దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ శ్రీపాద శ్రీనివాస్ చారి.**



**అక్షర వేదం/ కురవి మండల కేంద్రం :-నవంబర్ 16.**
కురవి మండలకేంద్రంలో మామిడాల రాజు-అలేఖ్య ల కూతురు శ్రీజ, కుమారుడు వర్షిత్ ల నూతన వస్త్ర, పలపుష్పాలంకరణ వేడుకకు హాజరై ఆశీస్సులు అందజేసిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, ఈనాడు దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ శ్రీపాద శ్రీనివాస్ చారి, ప్రభుత్వ ఉపాద్యాయులు ధైద వెంకటేశ్వర్లు...లి తమ ఆహ్వానాన్ని మన్నించి కార్యక్రమానికి హాజరైనందుకు టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, ఈనాడు దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ శ్రీపాద శ్రీనివాస్ చారి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మామిడాల వీరన్న.

## బీర్ల ఐలయ్యకు ఘన స్వాగతం పలికిన కళ్లెం శైలజ రమేష్



**బచ్చన్నపేట నవంబర్ 16(అక్షరవేదం)**
మండలంలోని చిన్న రాంచర్ల గ్రామంలో తెలంగాణ అమరుడు దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణలో భాగంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు ఘన స్వాగతం పలికిన బచ్చనపేట మండల యువజన నాయకులు కళ్లెం శైలజ రమేష్ ఘన స్వాగతం పలికారు విగ్రహావిష్కరణలో చిన్న రామన్ చెర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, నూనె ముంతల బాపు గౌడ్,డీలర్ మగలపెల్లి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ గుడీకందుల యాదగిరి,మడలొజు కృష్ణ మూర్తి, కంత్రి రవి,కంత్రి భాగ్య, యవల్ల భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా ఐడియా క్లినిక్ ఆధ్వర్యంలో 5కె రన్



**హైదరాబాద్, నవంబర్ 16 (అక్షర వేదం) :**
ప్రపంచ మధుమేహ దినోత్సవం 2025ను పురస్కరించుకొని దుర్గంచెరువు పార్క్ మాదాపూర్లో ఐడియా క్లినిక్ ఆధ్వర్యంలో 5కె రన్, కంటి స్క్రీనింగ్(స్మార్ట్ డ్రైవ్)ను నిర్వహించినట్లు ఐడియా క్లినిక్ మేనేజర్ రామాంజనేయులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రన్ ను డా.రాకేష్ కుమార్ సహాయ్ డా.కె.సుధీర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న కంటి స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్స్టూట్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ సంయుక్తా ఆధ్వర్యంలో నిర్వహించగా, ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్స్ ట్యూట్ డా.పద్మజ కుమారి రాణి మధుమేహ రోగుల కంటి పరీక్షలను ప్రాముఖ్యతను తెలియజేశారని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా డా.శ్యామ్ కలవలపల్లి రచించిన 52 సూత్రాల ఆఫ్ డయబెటీస్ పుస్తకాన్ని ఐడియా క్లినిక్ విడుదల చేసిందని చెప్పారు. ఈ 5కె రన్లో డా.ఉపమా చక్రవధనుల, డా.రామకృష్ణ జానపాటీ, డా.భావని కలవలపల్లి, డా.శిరిషారెడ్డి, డా.నందినిరెడ్డితో పాటు పలువురు వైద్యులు, వెయ్యి మందికిపైగా యువతి, యువకులు ఉత్సహంగా పాల్గొన్నారని ఆయన వెల్లడించారు. గౌతమ్ కోడుకుల, ఈవెంట్ ఆర్గనైజర్ రాఘవరెడ్డి, క్లినికల్ అడ్మిస్ట్రేటివ్ టీమ్ ల సహాకరంతో ఐకె రన్ ను విజయవంతం చేసినట్లు ఆయన పేర్కోన్నారు.

# కోటయ్య గూడెం మాదన్న తటకాలను పరిశీలించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**కురంపల్లి వద్ద ఎస్ఎల్బీసీ కెనాల్ నుండి లిఫ్ట్ ద్వారా మాదన్న చెరువుని నింపాలి....**
**మత్స్యకారుల కష్టాలు తీరాలి!**
**చెరువు నిండితే రైతులకు బువ్వ!...**
**లేకపోతే ఎండిన గవ్వ!ఎమ్మెల్యే**
**విన్నవించిన కోటయ్య గూడెం స్థానికులు**



**చండూర్, నవంబర్ 16 (అక్షర వేదం) :**
చండూరు మండలం కోటయ్య గూడెం లోని మాదన్న చెరువును పరిశీలించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కోటయ్య గూడెం గ్రామ ప్రజలు, స్థానిక నాయకులతో కలిసి ఆయన చెరువు కట్టను పరిశీలించారు.. ఎమ్మార్పీ నుండి ఉదయ సముద్రం వరకు వచ్చే ఎస్ ఎల్ బి సి కెనాల్ పై కురంపల్లి వద్ద మోటార్ ని ఏర్పాటు చేసి నీటిని లిఫ్ట్ చేసినట్లయితే మాదన్న చెరువును నింపవచ్చని, ఈ చెరువు నిండితే ఉడతల పల్లి చెరువుతోపాటు కస్తాల గ్రామానికి చెందిన భూములు మొత్తం సస్యశ్యామలగా మారుతాయి అని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే గారికి వివరించారు.గతంలో జి ఎడవెల్లి గ్రామం నుండి చండూరు పట్టణానికి త్రాగునీటిని అందించడానికి ఏర్పాటుచేసిన పైపులైను వృధాగా ఉన్నదని కురంపల్లి వద్ద ఒక మోటార్ను ఏర్పాటు చేసి ఆ పైప్ లైన్ కి కనెక్షన్ చేసినట్లయితే చాలా తక్కువ ఖర్చుతో మాదన్న గూడెం చెరువును నింపే అవకాశాలు ఉన్నాయని ఈ విషయాలను పరిశీలించాలని గౌరవ ఎమ్మెల్యే, దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత తొందరగా మాదన్న చెరువు పై దృష్టి సారిస్తానని అన్నారు.

# జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ల గాలి!.... లోకల్ బాడీ ఎన్నికలకు తగలాలి వేడి మళ్లీ

- రాష్ట్రంలో మొన్నటి వరకు కాంగ్రెసును కుంగ తీయాలని ప్రతిపక్షాల లక్ష్యం!.... నవీన్ యాదవ్ గెలుపుతో అంతా తుచం!
- లోకల్ బాడీ ఎన్నికలు జరుగుతాయని సంకేతాలు!....ఎన్నికలకు సిద్ధం కావాలని నాయకులు!
- రెండు ఏండ్ల నుండి స్థానిక ఎన్నికలు లేవు!.... కేంద్రం నుంచి వచ్చే నిధులు లేవు!
- బీసీల రిజర్వేషన్లపై విషం చిమ్ముతున్న బిజెపి!.... పార్టీ ఉనికి ఎక్కడ కోల్పోతుందో భయంతో బారాస!
- ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ లో ఫుల్ జోష్!.... భాజపా & బారసాలో జోష్ ఉష్!
- తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి





**నల్గొండ,నవంబర్ 16 (అక్షర వేదం) :**
లోకల్ బాడీ ఎన్నికలు త్వరలోనే జరుగనున్నాయనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, 17వ తేదీ క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం వచ్చే అవకాశముందని తెలిపారు. దాదాపు రెండేళ్లుగా ఎన్నికలు జరగకపోవడంతో కేంద్ర నుంచి వచ్చే నిధులు ఆగిపోయి గ్రామాల్లో అభివృద్ధి పనులు ఆగిపోయాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు హామీ ఇచ్చిన 42% రిజర్వేషన్ అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలనే దృఢ సంకల్పంతో ఉన్నారని చెప్పారు. బీసీ రిజర్వేషన్ విషయంపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం అడ్డంకులు సృష్టించడం5 తీవ్రమైన అన్యాయం అని, తెలంగాణ హక్కుల కోసం ఒత్తిడి కొనసాగిస్తామని అన్నారు.

**10 సంవత్సరాల బారాస అప్పు చేసిందు**

నిన్న జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్‌కు వచ్చిన ఘన విజయంపై ప్రజలకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రహమత్‌నగర్ డివిజన్ ఇన్చార్జిగా మూడు నెలలుగా పనిచేస్తూ వచ్చిన మెజార్టీ తనకు సంతోషాన్ని కలిగించిందని చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలనే లక్ష్యంతో పనిచేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత రెండు సంవత్సరాలుగా మా మీద మీరు చేసిన తప్పుడు ఆరోపణలు, ఫేక్ న్యూస్, సోషల్ మీడియాలో చేసిన క్యారెక్టర్ అససినేషన్ కోసం బహిరంగ క్షమాపణలు చెప్పాల్సిన బాధ్యత మీది" అని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులను ఆయన డిమాండ్ చేశారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని, ప్రజల సంపదను దోచుకుని రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారని విమర్శించారు. "పప్పుకూడు లాగా అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా దిశలోకి నెట్టిందే మునుపటి ప్రభుత్వం" అని రమేష్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఫైనాన్స్ మంత్రి భట్టి విక్రమార్క పర్యవేక్షణలో, రాష్ట్ర ఆర్థిక స్థితి పునరుద్ధరణ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే వేల కోట్లను వ్యక్తిగత వాడుకకు మార్చుకున్న నాయకులు ఇప్పుడు జల్సాలు చేస్తూ తిరగడం ప్రజలు సహించరని, "ప్రజలు ఈ దోపిడీ పాలనను పూర్తిగా నిరాకరించారు" అని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదే ఉత్సాహంతో, ఇదే శక్తితో కాంగ్రెస్ పార్టీని బ్రహ్మాండంగా గెలిపిద్దాం. రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచుదాం" అన్నారు.